
# హృదయ తార



కిరణ్ సున్నితమైన మనసుకి తట్టుకోలేని బలమైన గాయం తగిలి సంవత్సరం దాటినా ఇంకా ఆ గాయం మానలేదు. మనిషి ఎదుర్కోలేని సమస్యలను కాలమే పరిష్కరిస్తుందంటారు. కాని కాలానికి ఇంకా కిరణ్ మీద దయ కలగలేదు. విచారంగా కూచుని గతస్మృతులు నెమరువేసుకుంటున్న కిరణ్ ఫోన్ మ్రోగడంతో ఈ లోకంలోకి వచ్చాడు.

"హలో" ఫోన్ తీసి నీరసంగా అన్నాడు కిరణ్.

"నేనురా. చెన్నై నుంచి దినేష్ని మాట్లాడుతున్నాను. ఇంకా ఆ బాధని తల్చుకుంటూ ఎందుకురా జీవితాన్ని పాడుచేసుకుంటావు? నా మాట విని జీవితాన్ని సుఖమయం చేసుకో. నీ సమస్యకి అంతకన్నా వేరే పరిష్కారం లేదు. ఒరేయ్! జీవితం అనే పదానికి నిర్వచనం ఏమిటో తెలుసా? 'పరిస్థితులతో రాజీ' అని. ప్రాప్తమున్నదాన్ని స్వీకరించి ప్రాప్తంలేనిదాన్ని మరిచిపోవడం మనిషి ధర్మం. బాగా ఆలోచించి నీ నిర్ణయం త్వరగా తెలియజెయ్యి" అని ఫోన్ పెట్టేశాడు దినేష్.

***

కాలింగ్ బెల్ కొట్టగానే వచ్చి తలుపు తీశారు పార్వతీశం.

"స్వాతంత్ర్య సమరయోధులు పార్వతీశంగారున్నారాండీ?" అడిగాడు కిరణ్.

"నేనేనండి"

"నమస్కారమండీ. నా పేరు కిరణ్. నేను టౌన్ డెవలప్మెంట్ ఆఫీసర్గా పని చేస్తున్నాను. మీరు రాసిన ఆంధ్రకేసరి పుస్తకం చదివిన దగ్గర్నుంచీ మిమ్మల్ని చూడాలని చాలా కుతూహలంగా వుంది. ఇన్నాళ్ళకి మీ దర్శనభాగ్యం కలిగింది" ఆయన్ని చూడగానే అవధులుదాటిన ఆనందంతో అన్నాడు కిరణ్.

"అలాగా! రండి" చిరునవ్వుతో సాదరంగా ఆహ్వానించారు పార్వతీశం.

"నాకూ మీలాగ రచయితని కావాలనుంది. ఎన్నెన్నో ఆలోచనలు వస్తుంటయి. కాని మీరు రాసినలాంటి మధురమైన భాషలో నేను రాయలేను. మీ ఆశీర్వచనముంటే భవిష్యత్తులో కొంత ప్రగతి సాధించగలనని నా ఆశ" అన్నాడు కిరణ్.

"నా రచనలేముంది లెండి. నిజం చెప్పాలంటే నేను న్యాయశాస్త్రం గురించి రాసిన పుస్తకమే నాకు గొప్ప తృప్తినిచ్చింది..." అలా చెప్తుకుంటూ పోయారు పార్వతీశం. ఆయన మాటల్లో ప్రముఖ జాతీయ నాయకులు, ప్రథమ ప్రధాని, మొదటి ఇద్దరు అధ్యక్షులు, వాళ్ళతో ఆయనకున్న పరిచయం మొదలగు అనేక విషయాలు అంత విపులంగా చెప్తుంటే కిరణ్కి చెప్పలేని ఆనందం కలిగింది.

"చాలా థాంక్సండీ. మొదటి పరిచయంలోనే మీ విలువైన కాలాన్ని ఎక్కువగా తీసేసుకున్నాను. మీరు దయతో అనుమతిస్తే వీలైనప్పుడల్లా మీ దర్శనం చేసుకుంటాను" కుర్చీలోంచి లేస్తూ అన్నాడు కిరణ్.


"మంచిదండీ. మీ రెప్పుడొచ్చినా స్వాగతం" అన్నారు పార్వతీశం.

పార్వతీశం ఒక మహామనీషి. భార్య అనారోగ్యంతో వుండగా, పిల్లలు ఇంకా పసితనంలో వుండగా తన గురించిగానీ, కుటుంబం గురించిగానీ పట్టించుకోకుండా జాతీయోద్యమంలోకి దుమికారు. సొంత ఇల్లు పోగొట్టుకుని, అద్దె ఇంట్లో చేరారు. భార్య మరణించడంతో తల్లీ దండ్రీ తానే అయి పిల్లల్ని పెంచి పెద్దచేసి పోస్ట్గ్రాడ్యుయేట్స్ చేశారు. డెబ్బై ఏళ్ళ వయసులో ఇంకా ఒక కూతురికి పెళ్ళిచెయ్యవల్సిన బాధ్యత వుంది.

రెండవసారి ఆయన్ని కలిశాడు కిరణ్.

"రండి, రండి. మీరు రాసిన భారతీయ

–చాగంటి నాగరాజారావు




ఆధ్యాత్మిక సంస్కృతి అన్న వ్యాసం చదివాను. రచయితగా మీ ఉజ్వల భవిష్యత్తును సూచిస్తోందండీ మీ వ్యాసం. ఒక బాధ్యతగల ఆఫీసరుగా వుంటూ, రచనలో ఇంత కృషి ఎలా చెయ్యగలుగుతున్నారండీ?" ప్రశంసించారు పార్వతీశం.

"విశ్రాంతి సమయాన్ని ఇలా సాహిత్యానికో, సంగీతానికో వినియోగించకపోతే క్షేమం వ్యసనాలకి అలవాటుపడతామే మోనని మా నాన్నగారి భయం. అందుకే చిన్నతనం నుంచీ మాకు సంగీత సాహిత్యాభిరుచిని అలవాటు చేశారు" వినయంగా అన్నాడు కిరణ్.

"ఇతే మీ మామగారెవరో మీలాంటి అల్లుడి కోసం తపస్సు చేస్తున్నారన్నమాట" చనువుగా నవ్వుతూ అన్నారు పార్వతీశం.

మాటల్లోనే ఆయన చిన్న కూతుళ్లిద్దరూ బజారుకెళ్లి వచ్చారు.

"ఈ అమ్మాయి మా రెండో అమ్మాయి. ఢిల్లీలో వుంటోంది. ఈ అమ్మాయి ఆఖరమ్మాయి. ప్రస్తుతం విశాఖలో పని చేస్తోంది. ఈ వయసులో ఈ అమ్మాయి పెళ్లి చెయ్యగలనో లేదో" గతాన్ని, మిగిలివున్న తన బాధ్యతని తల్చుకునేసరికి పార్వతీశంగారి కళ్ళు చమర్చాయి.

ఆయన చిన్నకూతుర్ని ఒక్క క్షణం కన్నార్పకుండా చూశాడు కిరణ్. 'మీలాంటి అల్లుడి కోసం మీ మామగారెవరో తపస్సు చేస్తున్నారన్నమాట' అని అంతకు ముందు ఆయన అన్న మాటలు గుర్తొచ్చాయి కిరణ్‌కి. ఆయన తన చిన్న కూతుర్ని దృష్టిలో పెట్టుకునే ఆ మాటలన్నారని కిరణ్‌కి అర్థమైంది. కాని అప్పటికే తన మనసు తన ప్రాణసఖి వాణికి సొంతమైంది. అందుకే ఆయన చిన్నకూతురి గురించి ఎక్కువగా ఆలోచించలేదు కిరణ్.

పార్వతీశం – కిరణ్‌ల మధ్య అనుబంధం, అభిమానం పెరిగాయి. వాళ్లు కలిసిన ప్రతీసారి కిరణ్ అడక్కపోయినా ఆయన చిన్న కూతురి వైనం వివరిస్తూంటారు పార్వతీశం. కిరణ్ దృష్టి మాత్రం చెన్నైలో వున్న తన ప్రాణసఖి వాణి మీదే వుంది. వీలైనప్పుడల్లా చెన్నై వెళ్లి తన హృదయేశ్వరి మీద ప్రేమ ఒలకబోస్తూనే వున్నాడు. ఎందుకో ఆ సారి సహనాన్ని కోల్పోయాడు కిరణ్.

"వాణీ! మన ప్రేమ గురించి అందరూ రకరకాలుగా చెప్పుకుంటున్నారు. నిజంగా ప్రాణప్రదంగా ప్రేమించుకున్నవాళ్ళైతే పెళ్ళికి ఎందుకు ఆలస్యం అని ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పలేక చస్తున్నాను. ఎన్నాళ్ళు మనకీ ఎడబాటు?" ఆపరేషన్ థియేటర్లోకి వెళ్ళబోతున్న వాణిని నిలదీసి అడిగాడు కిరణ్.

"ప్చ్! ఏమిటా తొందర? నీకు తెలుసుగా మా నాన్నగారి వ్యాపారం బాగా దెబ్బతిందని. ఆర్థికంగా ఆయన కాస్త పుంజుకునేదాకా నేను సాయపడాలి. ఆ తరువాత జీవితాంతం నీ సేవకే అంకితం. ఓకే! సాయంత్రంరా. కాసేపు మెరీనాలో కాలక్షేపం చేద్దాం" అని ఆపరేషన్ థియేటర్లోకి వెళ్ళిపోయింది వాణి.

తేలికైన మనసుతో ఊహల్లో తేలిపోయాడు కిరణ్.

మరో సంవత్సరం గడిచింది. ఉద్యోగరీత్యా విశాఖ క్యాంపు వెళ్ళాడు కిరణ్. తలుక్కున మనసులో ఆలోచన మెదిలింది. పార్వతీశం గార్ని చూసి చాలా రోజులైంది. ఆ ఊరిలో పనిచేస్తున్న ఆయన చిన్నకూతుర్ని చూసి పలకరిస్తే పార్వతీశంగారు సంతోషిస్తారనిపించింది. తీరా ఆమె ఆఫీసుకు వెళ్ళాకే తెలిసింది – తనకి ఆమె పేరు తెలియదని. పార్వతీశంగారిని ఎప్పుడూ ఆయన కుమార్తె పేరడగలేదు. అలా అడిగితే ఆయన మరో అర్థం తీసుకుని తన మీద ఆశ పెంచుకుంటారని సందేహం కలిగి ఆమె గురించి పెద్దగా పట్టించుకోలేదు కిరణ్. పార్వతీశంగారి పేరు, వివరాలు చెప్పి ఎలాగోలా ఆమె చిరునామా కనుక్కున్నాడు.

"ఓ, మీరనేది సితార మేడం గురించాండీ?" అని ఆమె ఇంటికి తీసుకెళ్ళిందొకామె.

కిరణ్‌ని చూడ్డంతోటే అవధులు దాటిన ఆనందంతో ఆహ్వానించింది.

"ఇల్లు కనుక్కోవడం కష్టమైనట్లుంది" కుర్చీ చూపిస్తూ అంది సితార.

"అవునండీ. మీ నాన్నగారి పేరు, వివరాలు చెప్పి మీ అడ్రస్ తెలుసుకునేసరికి కష్టమైంది" అన్నాడు కిరణ్.

"మీకు నా పేరు తెలీదాండీ?" కిరణ్ మాటకి అడ్డుకుంది సితార.

"తెలీదండీ. ఇప్పుడే తెలుసుకున్నాను."

"నాకు మీ పేరు తెలుసండీ. రోజూ మీ పేరు... కూచోండి. కాఫీ తెస్తాను" సిగ్గుతో మెలికలు తిరుగుతూ లోపలికెళ్ళి మరో నిమిషంలో కాఫీ తెచ్చింది సితార.

కాసేపు మాట్లాడుకున్నాక –

"నే వెళ్లొస్తానండీ" అని లేచాడు కిరణ్.

"వంట చేస్తాను. భోజనం చేసి వెళ్దురుగాని" పెదవుల్ని మధురంగా తిప్పుతూ సిగ్గుదొంతరల్లో మునుగుతోంది సితార.

ఒక్కసారి కిరణ్‌కు చెమటలు పట్టాయి. ఆమె తన పట్ల ఎలాంటి అభిప్రాయంతో వుందో కిరణ్‌కి అర్థమైంది. 'ఈసారి సితారనిగాని, పార్వతీశంగార్నిగాని నేను ఒంటరిగా కలవకూడదు. వాణితోపాటు వెళ్ళి ఆమెను నా భార్యగా వాళ్లకి పరిచయం చెయ్యాలి. లేకపోతే నా మీద లేనిపోని ఆశలు పెంచుకుంటారు' అనుకున్నాడు కిరణ్.

"మరోసారి వస్తానండీ" అని అడుగులు బయటకి వేశాడు కిరణ్.

రోజులు వేగంగా గడుస్తున్నాయి. వాణి దగ్గర్నుంచి ఫోన్లుగాని, ఉత్తరాలుగాని రావటంలేదు. అడవినికాచిన వెన్నెల్లా వృథా అవుతున్న తన యవ్వనం, భరించరాని ఒంటరితనం కిరణ్‌ని వేధింపసాగాయి.

ఆరు నెలలు గడిచాయి. చెన్నైనుంచి తన ప్రాణమిత్రుడు దినేష్ ఆకస్మాత్తుగా వచ్చాడు.

"హాయ్ గురూ!" అంటూ ఎదురెళ్ళాడు కిరణ్.

"కిరణ్! నీతో ఒక ముఖ్య విషయం

మాట్లాడాలని వచ్చాను. నువ్వు నాతో చాలా సార్లు స్వాతంత్ర్యసమరయోధులు పార్వతీ శంగారి అమ్మాయి గురించి చెప్తుండేవాడివి గుర్తుందా! అదే, ఆ అమ్మాయి పేరు సితార. ఆ అందాల సుందరి సితార, కావాల నీ జీవన తార. అదే నా కోరిక" అన్నాడు దినేష్.

పగలబడి నవ్వాడు కిరణ్.

"ప్రొద్దున్నే ఈ జోకులేమిట్రా! నేనూ, వాణీ ఒకర్నొకరు ప్రాణసమానంగా ప్రేమించు కున్నామని తెలిసి కూడా, సితార నా జీవన తార కావాలని కోరుకోవడమేమిట్రా?" దినేష్ మాటల్ని సిల్లీగా తీసుకున్నాడు కిరణ్.

"నువ్వు వాణిని ప్రాణ సమానంగా ప్రేమిం చిన మాట నిజమేననుకో. కాని వాణి ప్రేమ నటించేదే కాని నిన్ను ప్రేమించలేదని నీకు తెలీదు" అన్నాడు దినేష్.

"చెప్పేది సూటిగా చెప్పరా" సీరియస్‌గా అన్నాడు కిరణ్.

"గత నెల వాణి కోటీశ్వరుడైన ఓ రెండో పెళ్ళివాడితో వెళ్ళిపోయింది" బాధగా అన్నాడు దినేష్.

"నిజమా?"

"అవును. జీవితాన్ననుభవించడానికి లక్షలు కావాలనుకుంది. అందుకే రెండో పెళ్ళివాడైన ఓ కోటీశ్వరుణ్ణి పట్టేసింది. నువ్వు పెళ్ళిచేసు కుంటే ప్రేమను పంచగలవు. కాని విలాసవం తమైన జీవితాన్నివ్వలేవు. ఇప్పటి సమాజంలో నడుస్తూన్న సంస్కృతి. అందుకే ఫ్రెండ్! నా మాట విని వాణిని మరిచిపోయి నిన్ను కోరు కునే సితారని పెళ్లిచేసుకో" అన్నాడు దినేష్.

ఒక్కసారిగా కిరణ్ కళ్ళు చీకట్లు కమ్మాయి. నోరు పొడారిపోయింది. నోట మాట రాలేదు. ఎంతసేపటికీ మౌనంగా వుండిపోయాడు. కలలో కూడా ఊహించని బలమైన గాయం తగిలేసరికి కిరణ్ సున్నితమైన మనసు తట్టు కోలేకపోయింది.

***

సంవత్సరాలు గడిచినా కిరణ్‌లో ఏ మార్పూ రాలేదు. కళ్ళు తెరిచినా, మూసినా గతస్మృ తులే అతని జ్ఞాపకాల్లో కదులుతున్నాయి.

ఆ రాత్రి మళ్లీ దినేష్ ఫోన్ చేశాడు.

"ఇంకా ఎన్నాళ్లురా ఈ అర్థంలేని బ్రహ్మ చర్యం? ఒరేయ్! జీవితంలో జీవితమాధుర్యాన్ని చవిచూపించే అనురాగాల రాశి నీ సొంత మైనప్పుడే జీవితానికో అర్థం కలిగేది. అది

## కవుల చమత్కృతులలో 'గాడిదలు'

'కాదేదీ కవిత కనర్హం' అన్నమాట ప్రత్య క్షరసత్యం. మహాకవుల దృష్టిలో పడకుండా ఈ సృష్టిలోని ఏ చిన్న వస్తువూ, ఎంత చిన్న ప్రాణీ కూడా తప్పించుకోలేదు. అంతెందుకు లోకంలో గాడిదలను చిన్నచూపు చూస్తుం టారు. కానీ ఎందరెందరో కవులు వాటిద్వారా కోమలమైన హాస్యాన్ని పండించారు.

ప్రముఖ చాటుకవి శ్రీనాథుడు కొండవీడు లోని ప్రతీవాడూ కవిత్వం చెప్పగలనని విర్రవీ గడం గమనించి "గాడిద! నీవుమన్ కవివి కావుకదా? అనుమానమయ్యెడున్" అంటూ తనకు వీధిలో ఎదురైన ఒక గాడిదను ప్రశ్నించడం ద్వారా సున్నితంగా ఆ అల్ప కవుల కవితా ధైర్యాన్ని దెబ్బకొట్టినాడు.

గాడిదలను అడ్డుపెట్టుకొని ఎడాపెడా రిపార్టీ లనిచ్చుకొన్న మహామహులూ కొందరున్నారు. కుక్కలు తరుముతూంటే ఒకవాడు అడిదము సూరకవి పరుగెత్తుతూ వీధి చివర్న వున్న తన స్నేహితులను కలుసుకున్నాడట. వాళ్ళు నవ్వుతూ "ఇదేమిటిలా గాడిదలా పరుగెత్తు కొచ్చావ్?" అన్నారు సరదాగా. "అవునవును. శ్వజనంలో పడ్డాకగానీ నా భయం తగ్గలేదు" అంటూ ఆ మహాకవి తన మిత్రులను కూడా అదే జాతిలో చేర్చుకున్నాడు. కడుపుబ్బా నవ్వించేశాడు.

ముట్నూరు కృష్ణారావుగారి మనుమరాలు చిట్టెమ్మగారు విదేశాల నుండి తాతగారిని




కలవడానికి వచ్చి, ఒకరోజు "తాతగారూ! ఈ ఊరినిండా గాడిదలే వున్నట్లున్నాయ్" అన్నారట వీధిలో ఎక్కువగా తిరుగుతున్న గాడిదలను దృష్టిలో వుంచుకుని. కృష్ణారావు గారు వెంటనే "నీవన్నది నిజం తల్లీ! ఉన్నవి చాలక పై ఊళ్ళ నుండీ కూడా వాటి బంధు వులు వచ్చిపోతూ వుంటాయి ఏంచేస్తాం?" అని దీనంగా అనేసరికి అంతా ఒకటే నవ్వు.

"మా మాస్టారుగారీరోజు గాడిద బరువు మోస్తున్నట్లున్నారే?" ప్రశ్నించాడొక కొంటె కుర్రాడు. కాంపోజిషన్ పుస్తకాల కట్టను తీసు కెళ్తున్న తన తెలుగుమాస్టారి నుద్దేశించి ముసి ముసిగా నవ్వుతూ. "ఒరే బాబు! ఇది నీవన్నట్లు ఒక గాడిద బరువు కాదు. నలభైనాలుగు గాడిదల బరువు" అని గురువుగారు టపీ మని బదులిచ్చి ఆ ఆకతాయిని సమిత్రంగా గాడిదను చేసేసి నోరు మూయించారు.

— శ్రీమతి గొల్లాపిన్ని
పాణ్యం వసుంధరాదేవి

లేనప్పుడు మనిషి ఎన్ని రంగాల్లో ఎంత ప్రగతి సాధించినా అది నిష్ప్రయోజనం. మోడువారు తున్న నీ జీవితంలో జీవనరాగాన్ని పలికించేది నిన్ను మనసారా కోరుకున్న అందాల సుందరి సితార. అందుకే కావాలి ఆమె నీ జీవన తార. నువ్వు సుఖపడేది నువ్వంటే ఇష్టంలేని వాణి లాంటి రక్కసి కౌగిట్లో కాదు, నువ్వంటే ఇష్ట పడే సితారలాంటి దేవత ఒడిలో. ఆమెతో నీ జీవితం మూడు పువ్వులారుకాయలు కావ డమే కాదు, దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసిన ఓ మహనీయుడి చివరి రోజుల్లో ఆయనకి ఎంతో సంతోషాన్నీ, మనశ్శాంతినీ కలిగించే మహద్భాగ్యం నీకు దక్కుతోంది. అంతకన్నా పుణ్యం మరొకటి లేదు. బాగా ఆలోచించి నిర్ణయించుకో" అని ఫోను పెట్టేశాడు దినేష్.

బాగా ఆలోచించాడు కిరణ్.

"పరోపకారార్థం ఇదం శరీరం. సితార సౌఖ్యానాం ఇదం జీవితం" అనుకున్నాడు కిరణ్.

పార్వతీశంగారికి పట్టుపంచె, సితారకి పట్టు చీర తీసుకొని స్వయంగా కారు నడుపు కుంటూ వాళ్ళ ఊరు వెళ్ళాడు కిరణ్. పార్వ తీశంగారిల్లు తాళం పెట్టి వుంది. పక్కింట్లో వుంటున్న పెద్దాయన్ని అడిగాడు కిరణ్.

"పార్వతీశంగారు విశాఖ వెళ్లారండి. రేపు రాత్రి వాళ్ళమ్మాయి సితార పెళ్ళి" అన్నాడా యన.

తన దురదృష్టానికి ఏడిచే ఓపిక లేక యాంత్రికంగా నవ్వుతూ కారు స్టార్ట్ చేశాడు కిరణ్.

అందాల సుందరి సితార
కాలేదు కిరణ్‌కి జీవన తార
మరో జన్మ వరకూ
ఆమె కేవలం అతని హృదయ తార.